
www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
యాదాద్రి భువనగిరి | శుక్రవారం 14, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 176 | పేజీలు: 08 | వెల: 5/-



## హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

- పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్
- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్

మిగతా 2లో..





## ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

- అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు

న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల

మిగతా 2లో..



## పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

డిఎన్ఎతో పోల్చి చూసి గుర్తింపు

పేలుడుకు ముందు అక్కడే తచ్చాడినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది

మిగతా 2లో..

## విధ్వంస రచనకు రూం నంబర్ 17

### ఉగ్ర కుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

ఇక్కడి నుంచే ముష్కరుల పథక రచన




న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్థాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో

మిగతా 2లో..

### ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో

మిగతా 2లో..

# గెలుపెవరిదో..!?

## హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి

### గెలుపుపై ఎవరి అంచనాలు వారివే

### ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

హైదరాబాద్,నవంబర్13(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు

మిగతా 2లో..

**జూబ్లీహిల్స్ ఫలితంతో మారనున్న రాజకీయ పార్టీల భవిష్యత్**



## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం


- జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం
- 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

హైదరాబాద్,నవంబర్13(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

మిగతా 2లో..

## ఉల్లి రైతులకు కన్నీరు

- కొనుగోలు ధరలు పెరిగినా గిట్టుబాటు మృగ్యం
- మార్కెటింగ్ సౌకర్యం లేక ఆందోళన



న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా ఉల్లి పంట పండించిన అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు, కొనడానికి అధికధరలు వెచ్చించి ప్రజలు కన్నీరు పెట్టుకుంటు న్నారు. ఎపిలో కర్నూలు రైతులు తీవ్రంగా నష్టపో యారు. ప్రభుత్వం హడావిడి చేసినా రైతులకు ఒరిగిందేమీ లేదు. చాలా చోట్ల రైతులు ఉల్లి పంటను మార్కెట్‌కు తీసుకెళ్లితే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని, పొలాల్లోనే వాటిని వదిలేస్తున్నారు. కొన్ని మాసాల నుంచే అక్కడి రైతులు మద్దతు ధర కోసం వివిధ రూపాల్లో పోరాడుతూనేవుంది. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో కిలో ఉల్లి మాత్రం 30కి పైనే అమ్ముతున్నారు. మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లో ఇప్పటికే పాత ఉల్లి పంట నిల్వలు ఉండగా.. ఇప్పుడు కొత్త పంట కూడా మార్కెట్‌లోకి రావడం, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు ఎగుమతులు నిలిపి వేయడం వంటి కారణాల మూలాన ధరలు అమాంతం పడిపోయాయి. మంగళవారం

మిగతా 2లో..




7లో..

## రేవెన్స్‌బోర్న్ యూనివర్సిటీ లండన్ వారి మెగా ఎడ్యుకేషన్ సదస్సు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ర్యాంప్ వాక్ షో

## పెరుగుతున్న చలి తీవ్రత

- సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

ఆదిలాబాద్,నవంబర్13 (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికి

మిగతా 2లో..



# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

- ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా
- మరోమారు నితీశ్ సీఎం అయ్యేనా..?
- ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం
- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే

పాట్నా,నవంబర్13(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో



రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్

మిగతా 2లో..

## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు



- పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున



హైదరాబాద్,నవంబర్13(వార్త వేదిక సూర్య): తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య-సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్

మిగతా 2లో..

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్




- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బీఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం

న్యూఢిల్లీ,నవంబర్13(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పతిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# విధ్వంస రచనకు రూం నంబర్ 17

(మొదటి పేజీ తరువాయి)

పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్థాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయీద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎజెండాను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ లో ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు



సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారిని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదీల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఆ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# గెలుపెవరిదో..!?

(మొదటి పేజీ తరువాయి)

ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు



జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించ నున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించు కున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు.

అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

# పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గత సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్ఏను ఆమె డీఎన్ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఏడాది జనవరిలో ఎర్ర కోట వద్ద డాక్టర్ ముజమ్మిల్ పలుసార్లు రెక్కీ నిర్వహించినట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు ఎర్ర కోటపై దాడి చేసేందుకు భారీ కుట్ర జరిగిందని, అందులో భాగంగానే ఈ రెక్కీ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఆ సమయంలో అక్కడ పటిష్టమైన పోలీసు పెట్రోలింగ్ ఉండడంతో వారి కుట్ర భగ్నమైందని చెప్పారు. బబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6న భారీ పేలుడుకు రెడ్ ఫోర్ట్ సమీపంలో పేలుడుకు గురైన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీ కుట్ర పన్నినట్లు బుధవారం అధికార వర్గాలు వెల్లడించాయి. అంతర్రాష్ట్ర వైట్ కాలర్ జైషే మొహమ్మద్ ఉగ్ర మాడ్యుల్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణపై అరెస్టయిన 8 మందిని పోలీసులు ప్రశ్నించగా ఈ సంచలన వివరాలు వెల్లడైనట్లు ఆ వర్గాలు చెప్పాయి. ఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. ఫరీదాబాద్ పరిధిలోని ధౌజ్ గ్రామంలో 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ హర్యానా రాజధానికి కేవలం 30 కి.మీ దూరంలోనే ఉంది. వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌కు, రాడికలైజ్డ్ నిపుణుల బృందం తలపెట్టిన ఒక మారణహోమానికి కేంద్ర బిందువుగా మారింది. పోలీసులు, ఇతర దర్యాప్తు బృందాలు పలువురు సిబ్బందిని ప్రశ్నించారు. డాక్టర్ ఉమర్ కాకుండా, ఉగ్ర దాడికి సహకరించారని అనుమానిస్తున్న, జైషే మహ్మద్‌తో సంబంధం ఉన్న అతని ఇద్దరు సహాయకులు డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహిన్ షాహిద్‌లు కూడా ఇదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. డాక్టర్ షకీల్‌ను అరెస్ట్ చేయడంతో తనను కూడా అరెస్ట్ చేస్తారన్న భయంతో ఉమర్ సోమవారం కారు బాంబు పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. డాక్టర్ షాహిన్ కారు నుంచి రైఫిళ్లు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆరుగురిని యూనివర్సిటీ నుంచి అరెస్ట్ చేశారు. పేలుడు అనంతరం మరో డాక్టర్ నిసర్-ఉల్-హసన్ పరారీలో ఉన్నాడు. హసన్ ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఆయనను శ్రీ మహారాజ హరి సింగ్ హాస్పిటల్ నుంచి జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విధుల నుంచి తొలగించారు. అయితే ఇలాంటి రికార్డు ఉన్న వ్యక్తిని ఈ యూనివర్సిటీలో ఎలా నియమించారన్న విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

(మొదటి పేజీ తరువాయి)

అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ. ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జునఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించు కుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.




# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాంగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఆం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగఠ్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి.

# హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

(మొదటి పేజీ తరువాయి)

సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ అఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ అఘి తెలిపారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

పోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపో యాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

(మొదటి పేజీ తరువాయి)

వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏతనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహ మ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్-ఖైదా, భారత ఉపఖండంలోని అల్-ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.

# ఉల్లి రైతులకు కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

కిలో రూ.2కు పడిపోయిన ధరలు బుధవారం రూ.1 కంటే దిగువకు పడిపోయాయి. కనీసం రవాణా ఛార్జీలు కూడా దక్కకపోవడంతో రైతు మార్కెట్‌లోనే కంటతడి పెడుతున్నారు. ఉల్లి ప్రధాన మార్కెట్లలో ఒక్కటైన మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మరో ప్రధానమార్కెట్ అయిన మంద్‌సౌర్‌లో కిలో ఉల్లి ధర రూ.1కి, అంతకంటే దిగువకు పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మాల్వాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక రాజస్థాన్‌లోని అల్వార్‌లోనూ ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడ కూడా కిలో ఉల్లి రూ.1 నుంచి రూ.5 మధ్యనే పలుకుతోంది. నాణ్యత మరీ అధికంగా ఉంటే కిలో రూ.8 చొప్పున కొంటున్నారు. ఇక ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి పాయల మార్కెట్‌గా పేరొందిన మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలోనూ ఉల్లి రైతు గోడు అంతాఇంత కాదు. పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్‌లోకి వచ్చిన నేపథ్యంలోనే ఉల్లి పాయల ధరలు పడిపోయినట్లు ప్రకటించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వ డబుల్ ఇంజిన్ సర్కార్లు చేతులు దులిపేసుకుంటున్నాయి. అన్నదాతలకు కనీస మద్దతు కూడా ఇవ్వకుండా పరిహాసమాడు తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించి..ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసినా..డబుల్ ఇంజిన్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ.. సరైన ధర లభించడం లేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. వెల్లుల్లి ధరలు కూడా భారీ స్థాయిలో పడిపోవడంతో అక్కడి రైతన్నలు ఆక్రందనకు గురౌతున్నారు. వాతావరణ పరిస్థితులు, నిల్వ చేయడానికి అవసరమైన గోడాన్లు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి ఉల్లి పంట సాగు చేసే రైతన్నలను సంక్షోభంలోకి నెట్టేశాయని మహారాష్ట్ర స్టేట్ ఆనియన్ ప్రొడ్యూసర్స్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ డిఘోలే అన్నారు. సంక్షోభ నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రత్లాం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ.600గా ఉంది. పొలం నుంచి మార్కెట్‌కు ఉల్లిని తరలించడానికి రవాణాకు అయిన ఖర్చు కూడా రావడం లేదని నగ్రా గ్రామానికి చెందిన ఓ అన్నదాత వాపోయాడు. '30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌కు తరలించేందుకు రూ.2 వేలు అయ్యింది. మార్కెట్‌లో అమ్మగా క్వింటాల్‌కు రూ.250లే వచ్చాయి. తీవ్రంగా నష్టపోయాం' అని దుంఖం నిండిన కళ్లతో ఆ రైతు అన్నారు.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి మండలానికి సంబంధించిన 585,000/- ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయల విలువగల 27 కల్యాణ లక్ష్మిచెక్కులతో పాటు.. మెట్‌పల్లి పట్టణనికి చెందిన 378,000/- మూడు లక్షల డెబ్బై ఎనిమిది వేళ రూపాయల విలువ గల 18 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను మొత్తం 9,63,000/- తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

## భౌతిక దాడులను తీవ్రంగా ఖండించిన కోరుట్ల ట్రస్మా

**కోరుట్ల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
వరంగల్‌లో ఒక దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. కొంతమంది విద్యార్థి సంఘ సభ్యులు పాఠశాల యాజమాన్యంపై శారీరక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను ట్రస్మా కోరుట్ల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ట్రస్మా ప్రెసిడెంట్



భారీ సెక్రటరీ వెంకటేష్ తెలియజేశారు
పాఠశాలలు విద్య, శాంతి, క్రమశిక్షణకు నిలయాలు. ఇలాంటి చర్యలు విద్యా వాతావరణాన్ని భంగపరుస్తాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి. నాయకులు సంయమనంతో సత్సంబంధాలను కలిగివుండాలని ట్రస్మా కోరుట్ల డిమాండ్ చేస్తోంది. అలాగే బాధిత పాఠశాల యాజమాన్యానికి పూర్తి మద్దతు తెలుపుతోంది.ట్రస్మా కోరుట్లకి చెందిన పాఠశాల నిర్వాహకులు ప్రతినిధులు కేరళ స్కూల్, కోరుట్లలో సమావేశమై ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు ఈ సమావేశములో వివిధ స్కూల్స్ కరస్పాండెంట్స్ ఎం.ఏ. బారి వెంకటేశ్ దీపకు మహాదేవ్ సత్యనారాయ బాలాజీ దామోదర్ రమేశ్ సిద్ధార్థ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కో-కో పోటీలకు కేపీస్ విద్యార్థులు ఎన్నిక

**కోరుట్ల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 బాలురు, బాలికల (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు నవంబర్ 11న కత్లాపూర్‌లోని మాస్ట్రో హై స్కూల్‌లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో అండర్ 14 విభాగములో జగిత్యాల జిల్లా బాలుర ఖో-ఖో జట్టు మొదటి స్థానం, బాలికల జట్టు రెండవ స్థానం సాధించాయి. ఈ విజయాల్లో కేపీస్ విద్యార్థులు అల్లే నీరజ్ హేమ కెప్టెన్లుగా నాయకత్వం వహించగా, మరొక విద్యార్థిని చార్వి కీలక పాత్ర పోషించి బంగారు వెండి పతకాలు గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ కావడము జరిగింది.






కేపీస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,కేపీస్ విద్యార్థులు అల్లె నీరజ్ హేమ రాష్ట్ర స్థాయి అండర్-14 ఎస్ జి ఎఫ్ గేమ్స్‌కి ఎంపిక కావడం గర్వకారణం. వారి కృషి, క్రమశిక్షణ, పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది” అని తెలిపారు.కేపీస్ టీచర్లు పి ఈ టి సర్‌లు విద్యార్థుల రాష్ట్ర స్థాయి ఎంపికపై వారిని అభినందించి, వారి అద్భుత ప్రదర్శనను ప్రశంసించారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కేపీస్) విద్యార్థులు విద్యా రంగంలోనే కాకుండా క్రీడా సహపాఠ్య కార్యకలాపాల్లో కూడా అగ్రగాములుగా నిలుస్తూ పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.

## కోరుట్ల మండల పంచాయతీ అధికారిగా రాజశేఖర్ నియామకం

**కోరుట్ల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
మండల పంచాయతీ అధికారిగా సిరినేని రాజశేఖర్ గురువారం కోరుట్ల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.గ్రూప్ -2 ద్వారా నియమితులైన సిర్నేని రాజశేఖర్ కోరుట్ల మండల పంచాయతీ



అధికారిగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను ఎంపీడీఓ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సన్మానించారు.


## సంక్షేమమే లక్ష్యం - పేదల పెళ్లిళ్లకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### 631 మందికి రూ.6.31 కోట్లు రాజేంద్రనగర్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
“పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్ని ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నేడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు 631 మంది లబ్ధిదారులు చెక్కులు పొందగా, వాటి మొత్తం విలువ రూ. 6 కోట్లు 31 లక్షల 73 వేల 196 రూపాయలుగా చెక్కులను గురువారం పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది.
అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి,” అని అన్నారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్, సిబ్బంది, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుడు పోతుగంటి ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బూడిద గోపి



**జనగాం, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
ఇటీవల మంగళవారం రోజున తాటి ప్రమాదానికి గురై హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు మూడు గంటలకు మరణించిన కల్లుగీత కార్మికుడు పోతుగంటి ఎల్లయ్య పార్థివ దేహం వారి స్వగ్రామం లోని బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లె గ్రామంలో వారి ఇంటి వద్ద ఉండగా జనగామ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బూడిది గోపి సందర్శించి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి ప్రమాదా నికి గురైన వారికి ఇచ్చే ఎక్స్గ్రేషన్ నిబంధనలో 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలలోపు వారికి అని ఉన్నది దీనివల్ల 75 సంవత్సరాల వయసు ఉన్న ఎల్లయ్యకు ఎక్స్గ్రేషియో వచ్చే అవకాశం లేదని ప్రభుత్వం నిబంధనలను సడలించాలని వయసుతో నిమిత్తం లేకుండా ఎక్స్గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు.తాటి చెట్లు ఎక్కితే కానీ కానీ దొక్కాడని తాటి చెట్లు ఎక్కితే కానీ పూట గడవని పరిస్థితిలో ఉండి గత్యంతరం లేక వయోభారం అయినప్పటికిని కల్లుగీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగించాడని తన భార్య పార్వతమ్మ ఈరోజు భర్తను కోల్పోయి దిక్కు తోయని స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మానవతా వాదులు కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తలు గౌడ సామాజిక పెద్దలు మీకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయండి అని పిలుపునిచ్చారు.
ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు బాల్నే రాజయ్య జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి శంకరయ్య మండల అధ్యక్షులు యాదన్న పరంధాములు జిల్లా కమిటీ సభ్యులు బస్వగాని మహేందర్, కుర్ర రాజు నామాల యాదగిరి వడ్లకొండ వెంకటేష్ బచ్చన్నపేట మండల సహాయ కార్యదర్శి బైరగోని బలరాం మండల ఉపాధ్యక్షులు బైరగోని వెంకటయ్య సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పోతుల ఆంజనేయులు గ్రామ సంఘం నాయకులు పాండవుల మల్లేశం గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం మెడలు వంచి బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం

### - ధర్మ పోరాట దీక్షలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో, ప్రిన్స్ చౌరస్తా వద్ద,జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రం వద్ద ఉన్న బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక బీసీ ల రిజర్వేషన్ ఉద్యమం ఆపేది లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్తామని అన్నారు. వేలాది మంది బీసీలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమమలో , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఓవైసీ చిస్తీ, మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి వెంకటేష్ గౌడ్, హరినాథ్ ,మల్లేష్ కుకుదువు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి జూకంటి రవి, సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సబన్ కారు వెంకటేష్ , యాదగిరిగుట మండల అధ్యక్షుడు అశోక చారి,దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, దేవేందర్ మాదిగ,శెట్టి బాలయ్య యాదవ్, అబ్బ గాని వెంకటేష్, పిట్టల బాలరాజ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి ప్రవీణ్ కుమార్, గుమడిలి రమేష్, శివకుమార్ రజక, గౌలికార్ కిషన్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వేముల సత్యనారాయణ, దామోదర్, మేర సంఘం నాయకులు కీర్తి సత్యనారాయణ దొనకొండ సత్యనారాయణ, తదితర బీసీ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



## చేనేత పరిశ్రమ పరిరక్షణ, హామీల అమలుకై ఈ నెల 20న చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

### చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
చేనేత పరిశ్రమ పరిరక్షణ, హామీల అమలు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 20న హైదరాబాద్‌లోని నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా ను జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. గురువారం నాడు ఈ మేరకు మోత్కూరు మండల కేంద్రంలోని చేనేత భవనం ముందు ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేత కార్మికులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని, ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నూలు రంగులు ముడిసరుకులపైనే కాకుండా , నేసిన బట్టలపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, విమర్శించారు. హౌజ్ కం వర్క్ షెడ్, ఐసీఐసీఐ లోంబార్డ్, హెల్త్ ఇన్సురెన్స్ లాంటి అనేక సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. చేనేత కార్మికులకు ఉపాది లేకుండా చేనేత హైండ్లుమ్ బోర్డు కూడా ఎత్తివేసిందని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ ప్రకటించి దాదాపు రెండేళ్లు కావస్తుందని, నిధులు కూడ విడుదల చేసినట్లు ప్రకటన చేసి ఇప్పటికి అమలు చేయకపోవడంలో అంత్యర్యంమేమిటని ప్రశ్నించారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా కాగితలకే పరిమితమైందని, సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు.. నేతన్న బీమా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా మరణించిన ఆయా కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. చేనేత పై జీఎస్టీ సంపూర్ణంగా తొలగించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా అమలు చేస్తూ, త్రిఫ్ట్ ఆర్డి 2 బకాయిలను వెంటనే జమ చేయాలని కోరుతూ ఈనెల 20 న జరిగే చేనేత కమీషనర్ కార్యాలయం ముందు హైదరాబాద్ లో నిర్వహించనున్న మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, స్థానిక నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, గుర్రం అంబాదాస్,, పోచం రాజు, తవిటి హరినాద్, కందుల వెంకన్న, రేగోటి సత్యనారాయణ, రేగోటి యాదగిరి, పసునూరి సురేష్, దోర్నాల మత్స్య గిరి, వేముల దశరథ ఏలూరి మత్స్యగిరి, బండారు వాసు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తేదీ. నేటి నుండి ఈనెల 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజులపాటు నిర్వహిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అవైస్ ఉర్ రెహ్మన్ చిస్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం .సుధీర్ తెలిపారు. వారోత్సవాలలో నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుందని ఇందులో మొదటి రోజున జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమవుతాయని తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో పుస్తక ప్రదర్శన. కవి సమ్మేళనం. ఉపన్యాస పోటీలు. వ్యాసరచన పోటీలు. క్విజ్ పోటీలు. మహిళా దినోత్సవం. నృత్య పోటీలు. నిర్వహిస్తామని వివరించారు. పట్టణంలోని ప్రభుత్వ. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు.పుర ప్రముఖులు, అధికారులు. అనధికారులు . ప్రజలు. అధిక సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరినారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి గ్రామీణ సర్వే



**రామన్నపేట, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** పాలకుల అసమర్థ విధానాలతో గ్రామీణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మండలంలో కొమ్మాయిగూడెం, ముని పంపుల, దుబ్బాక,బొగారం గ్రామాల్లో వేరువేరుగా ఇంటింటి కుటుంబ గ్రామీణ సర్వే నిర్వహించి ప్రజలను నేరుగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ గ్రామీణ కుటుంబ సర్వేను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అత్యధికంగా వ్యవసాయ ఆధారిత రైతు,కూలీ కుటుంబాలు ఉన్నవని అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు చివరికి ఎలాంటి లాభం లేక అప్పుల పాలవుతూ అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. సాంకేతికత, నూతన యంత్రాలు వాడినా పెట్టుబడి పోను చేతికి చిల్లర కూడా మిగడం లేదని వాపోతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి కనీసం ఇల్లు గడవడం లేదని చేసే కూలీ పనికి వచ్చిన డబ్బులతో సంసారం గడవక ప్రైవేటు ఫైనాన్స్ లు తీసుకొస్తే వారు వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేక నాణ్యమైన విద్య అందక పోటీ ప్రపంచంలో ప్రైవేటు బడుల్లో చేర్పిస్తూ ఫీజులు కట్టలేక పోతున్నారని వచ్చే ఆదాయం పూర్తిగా చదువులకు దీర్ఘకాలిక రోగాలకు ఖర్చవుతుందని గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక అనేకమంది వేచి చూస్తున్నారని, ప్రభుత్వాలు తాత్కాలిక ఉచిత పథకాలు, ప్రలోభాలకు గురి చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలమెల్ల తీస్తున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిత సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం చొరవ చూపడం లేదని అన్నారు.

నేరుగా ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసు కుంటే ఈ సమస్య స్పష్టం అవుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి సమస్యలు పరిష్కరించాలని వచ్చిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతరం పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగు తుందని సమస్యల రూపం మాపడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,జంపాల అండాలు, కందుల హనుమతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్ శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కూనూరు మల్లేశం, నాయకులు తొలుపులూరి చంద్రశేఖర్, గుండాల నరేష్, ఎర్ర కాటమయ్య, బూడిద బిక్షం, కుక్కడపు స్వామి, శానాగొండ రామచంద్రం,గట్టు గోపయ్య, గుండాల అనిల్ కుమార్, గాదె రాజకుమార్, అంతటి సత్తయ్య, కూనూరు జంగయ్య,గుణగంటి మల్లేశం, తుర్కపల్లి నరేష్, బాణాల నవీన్ రెడ్డి,జల్లెల మల్లేశం, సాయి, సందీప్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.






# పాలకులు మారిన మారని బతుకులు..

## సీపీఎం-గ్రామీణ ఆర్థిక సామాజిక సర్వే

## పాలకవర్గాలు లేక గ్రామలు అస్తవ్యస్తం..

**అడ్డగుడూర్ మండలం, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం లక్ష్మీ దేవి కాల్వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ గ్రామాల్లో పాలక వర్గం లేక సుమారు 10 నెలలు గడుస్తున్నా కూడా అధికార పార్టీ మాత్రం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుస్తున్నది అన్ని చెపుకుంటూ కాలం గడుపుతున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్ని అన్నారు.అదే విధంగా గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 492 సర్వే నంబర్ లో ఉన్న భూమిని దళితులకు పక్క పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రతరంగ ఉందని అదే విధంగా గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ప్రజలు అతలాకుతలం అయితున్నారు అన్ని అన్నారు మేము గ్రామాల్లో ప్రతి గడపకు పోయినప్పుడు ప్రజల గాధ వర్ణరితం గా ఉంది అన్ని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారు 50 గ్రామాల్లో ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వే మొదటి విడతగా నిర్వహిస్తున్నామని వచ్చిన సమస్యలను క్రుడికారించి మరల రెండవ విడత సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న కుటుంబాలు అన్ని ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, శాఖ కార్యదర్శి బండి నర్సింహాస్వామి,ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య, యాదగిరి, బొమ్మగాని వీరయ్య, కన్నెబోయిన సోమయ్య,బండి యాదయ్య, పనుమాటి నాగయ్య,బీనబోయిన భద్రయ్య,బండి నర్సింహాస్వామి ,తదితరులు పాల్గొన్నారు.




# కస్తూర్బా బాలికల విద్యాలయంలో చెకుముఖి సైన్స్ సంబరాలు

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నాడు జనవిజ్ఞానవేధిక ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాలను పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ ప్రశ్న పత్రాలను 8,9,10 తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానం ,పెంపొందించుటకై ఈ సైన్సు టాలెంట్ పరీక్ష పత్రాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని అన్నారు అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి మాట్లాడుతూ నవంబర్ 7వ తేదీ నుండి డిసెంబరు 14వ తేదీ వరకు చెకుముఖి సైన్స్ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పోలినేని స్వామి రాయుడు, కస్తూరిబా పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహించినట్లు భాస్కరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ కార్యకర్త చేతరాశి అంజయ్య పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ధర్మ పోరాట దీక్షలకు మద్దతు తెలిపిన అడ్వకేట్ యుగంధర్

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు మోత్కూరు లో శ్రీకాంత్ చౌరస్తా వద్ద మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్మ పోరాటాల దీక్షకు పీసీసీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ పల్రేపాటి




యుగంధర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయపరంగా చట్టసభలలో జనాభా ధామాషా అనుగుణంగా రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో వెనుకబడిన బీసీలకు 42 శాతం కల్పిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, నేడు అధికారం రాగానే 42 శాతాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ బిల్లును పార్లమెంట్లో పెట్టాలంటే బిజెపి అసెంబ్లీలో మద్దతు తెలిపి పార్లమెంట్ లో నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ బిల్లును రానున్న పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.



# కేజీబీవీ గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలం కంచనపల్లిలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గురువారం నాడు అకస్మికంగా తనిఖీ చేసి విద్యుత్ సమస్యపై ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా అన్ని గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

అనం తరం మంగమ్మగూడెం గురుకుల పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించారు. మంగమ్మగూడెంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని, ఎవరికైనా ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందులు ఏర్పడితే ఐకెపి



నుండి ప్రభుత్వ రుణాలు ఇప్పించాలని ఏపీఎంను ఆదేశించారు.




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం సాగిస్తాం...

## బిసి జెఎసి ధర్మదీక్షలో పలువురు వక్తలు..

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటాల నిర్వహిస్తామని మండల బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర బిసి జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ధర్మదీక్ష పోరాటంలో భాగంగా గురువారం నాడు స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ జేఏసీ నాయకులు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బిసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజాకీయపరంగా రెండు బిల్లులు చేసి 9వ, షెడ్యూల్‌లో ఇంప్లీడ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే 7 నెలలుగా బిల్లులపై కూర్చొని అగ్రకులాల అధికార బలంతో 42% బీసీ రిజర్వేషన్ల ను అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలను అన్ని రకాలుగా వాడుకుం టున్నా ఓ రాజకీయ పార్టీ అగ్రకులాలకు 10% రిజర్వేషన్లను. కల్పిస్తూ నేడు బీసీ లకు రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న రాజకీయ పార్టీలకు రానున్న అన్ని ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్ , పోచం సోమయ్య, బయ్యని పిచ్చయ్య, మోత్కూరు బ్రహ్మచారి గనగాని నర్సింహ్మా, జంగ శ్రీను, పొన్నె బోయిన రమేష్, బొమ్మగాని ఉప్పలయ్య, మర్రి అనిల్, పల్రెపాటి యుగేందర్, పోచం కన్నయ్య, బైరు సత్య నారాయణ, బోయిని ఉప్పలయ్య, బోయిని వెంకన్న బీసు మధు, మర్రి ఆనందం, మెంట నగేష్, అన్నెపు నర్సింహ్మా, అన్నెపు సత్యనారాయణ, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, గొలుసుల దుర్గయ్య, లింగంపల్లి రఘువర్ధన్ రావు, కారుపోతుల శ్రీనివాస్, దామరోజు సత్యనారాయణ, లెంకల వేణు, బొల్లెపల్లి వీరేశం అన్నందాసు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయం...

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ కోసం తన రచన, పాటలతో నిరంతరం కృషి చేసిన ప్రజా కవి కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం నాడు నారాయణరావు 23వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి స్థానిక శ్రీకాంత్ చౌరస్తా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాలోజీ నిజం దమన నీతికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన కలం తో గళమెత్తిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని పేర్కొన్నారు. ప్రతినిత్యం తెలంగాణ రాష్ట్ర సిద్ధించాలని మరి తపించి తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల నాయకులు. అన్నందాసు సోమయ్య, బుంగ నవీన్, రేవల్లి రవి ప్రసాద్ ,గుంటి ఆనందం ,ఎస్. సతీష్, చింటూ, బన్నీ, నందిస్, హరి, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భాజపా రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య


**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన భాజాపా మండల నాయకులు కిరణ్ కుమార్‌బిబిఉమా వివాహం గురువారం నాడు మండలంలోని పాటిమట్ట లక్ష్మి



నర్సింహ్మా స్వామి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ నూతన దంపతులను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య ఆశీర్వదించారు. ఆయన వెంట భాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మండల నాయకులు చింతల నర్సిరెడ్డి, నర్సింగ్ మహేష్, ఇట్టబోయిన ఆంజనేయులు ఉన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో సైన్స్ టాలెంట్ పరీక్షలు

**మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో గురువారం నాడు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8 9 10 తరగతిలో విద్యార్థులకు సైన్స్ చెకుముఖి



టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి "లు మాట్లాడుతూ విద్యార్థులల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయుటకు ఈ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యావత్ ప్రపంచమే సైన్స్ పై ఆధారపడి ఉందని నాడు మూసివేసిన నేడు సైన్సే తెరిచిన సైన్సే కీలకం అయ్యిందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మొల్కల స్వామి,మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నుంచి ఈ సైన్స్ టాలెంటు పరీక్షలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని అన్నారు.

# ఆంజనేయస్వామి గుడికి సిఐ నర్సింహ గౌడ్ 30 వేల విరాళం

## వెల్దేవి గ్రామానికి సేవ చేస్తానని హామీ

**అడ్డగూడూరు, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని వెల్దేవి గ్రామం (చౌల్లగూడెం) ఆంజనేయస్వామి గుడికి గ్రామానికి చెందిన సుల్తాన్ బజార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుంభం నర్సింహ గౌడ్ రూ.30,000 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంటిపల్లి గంగయ్య, కోటమర్తి సోమయ్య ,గ్రామస్తులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## వివాహా మహోత్సవంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** బుధవారం రాత్రి చందంపేట మండలంలోని కోరుట్ల గ్రామానికీ చెందిన శ్రీమతి శ్రీ గుండాల దుర్గమ్మ గోవింద్ యాదవ్ గార్ల కుమార్తె (స్వాతి శ్రీకాంత్ యాదవ్)ల వివాహా మహోత్సవ (ప్రధానం) కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో చందం పేట మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, సత్తిరెడ్డి, ఇప్ప తిరుపతి రెడ్డి, కోరుట్ల వెంకన్న, బందేల తిరుపతయ్య, వెంకులు, గోవింద్, గణేష్, రామ్, బాలయ్య, వెంకటయ్య, నారాయణ, మల్లయ్య, శేఖర్, శ్రీను, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓరుగంటి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం చింతపల్లి టౌన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు ఓరుగంటి యాదయ్య గౌడ్ జయలక్ష్మి గారి ఏకైక కుమారుడు భార్గవ్ గౌడ్ప్రత్యుష గార్ల వివాహం హైదరాబాద్



ఈదులకంటి రాంరెడ్డి గార్డెన్ లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వదు వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కాశగోని వెంకటయ్య,అంకం శ్రీనివాస్,నర్సిహ్మ నాయక్, జటావత్ మోతిరాం, సైదులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్


**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** డిండి మండల పరిధిలోని ఏర్రారం గ్రామానికి చెందిన ఇస్లావత్ కొండ - పద్మ దంపతుల కుమారుడు పవన్ కుమార్ - జననీ లా వివాహం నాగార్జున సాగర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన



వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ - దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** డిండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి సోదరి స్పందన - మనోజ్ కుమార్ గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని వనస్థలిపురం, సహారా రోడ్డు ఎంఇ రెడ్డి గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుక మహోత్సవ కార్య



క్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, డిండి మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, నాయకులు సుమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.సి కంపేని ఎండీ కుమారుడు మాదవ్ కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** ప్రముఖ వ్యాపారవేత్త బి ఆర్ సి కంపెనీ ఎండీ కుమారుడు ఏ.బి మాదవ్, శ్రీదేవి కూతురు ప్రియాంకుసాయి మనోజ్ గార్ల వివాహం హైదరాబాద్ రాజెంద్రనగర్ లోని ఆనంద కన్వెన్షన్ హాల్ లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ నర్సింహ నాయక్,జటావత్ మోతిరాం, సైదులు తదితరులు పాల్గొన్నారు







# సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, నవంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని , ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం ఆమె మునుగోడు నియోజకవర్గం లోని కిష్టాపురం గ్రామంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా యువ రైతు జక్కుల వెంకటేశ్ పండిస్తున్న సహజ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సహజ పంటలను ఏ విధంగా పండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ పంటల వలన లాభాలు, పంటలు ఏ విధంగా ఉన్నాయి, ఈ పంటలకు కావలసిన సహజ ఎరువులు వంటి వివరాలు అడిగారు. జీవామృతం జీవగణామృతం వాడతామని వెంకటేష్ చెప్పారు.

సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నాణ్యమైన పంటలు, పర్యావరణానికి హాని లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, జిల్లాలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయగలుగుతారని అన్నారు.

సహజ పద్ధతిలో సాగు చేయాలనుకున్న రైతులకు సాంకేతిక సాయం అందించాలని అధికారులకు సూచించారు. ఈనెల 22 న నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉదయాదిత్య భవన్ లో సహజ వ్యవసాయంపై విజయరామ సహజ వ్యవసాయ నిపుణుల అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్డీవో శ్రీదేవి,జిల్లా అనంతరెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

# నీ వాహనం వేగంగా వెళ్తుంది... కానీ నీ జీవితం ఆగిపోతుంది

- **రోడ్డు ప్రమాదాల నివారణకై వినూత్న కార్యక్రమం మొదలు పెట్టిన నల్లగొండ జిల్లా పోలీస్**
- **రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నల్లగొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యాక్రమం ద్వారా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. నేషనల్ హైవే 65, చిట్యాల మండలం వెలిమినేడు వద్ద "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే నినాదం ద్వారా యాక్సిడెంట్ కి గురైన కారును చూపుతూ హోల్డింగ్ ఏర్పాటు చేసి వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాల న్నారు. వాహన చోదకులు అతివేగం తో ప్రయాణించడం, సీట్ బెల్టు పెట్టుకోక పోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, మద్యం తాగి వాహనాలు నడపటం లాంటి అనేక తప్పిదాల వల్ల నిత్యం అనేక ప్రమాదాలకు గురై ఎంతో మంది క్షతగాత్రులు, మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. వాహన చోదకులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇలాంటి హోర్డింగులు చూడడం వలన వేగ పరిమితి మించకుండా, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండుటకు అవగాహన కలిగి ఉంటారని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, రోడ్డుపైన ఉన్నటువంటి సూచికలను గమనిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రమాదాలు జరుగుటకు గల కారణాలు తెలుసుకొని వెంటనే తగు నియత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మధు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలి

**సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి.**

**సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలి.**

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్**

**నల్లగొండనవంబర్ 13(వార్త వేదిక సూర్య):** భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె దేవేందర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (సిఐటియు) చినపాక లక్ష్మీనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ లో అవుట రవీందర్ (సిఐటియు), దోటి వెంకన్న (ఎఐటియుసి), బి నరసింహ (ఐఎఫ్ టీ యు) అధ్యక్ష వర్గంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం, ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం




కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు.అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. అందులో భాగంగా జరిగే ఈనెల 25న కలెక్టరేట్ ధర్నా, డిసెంబర్ 5న చలో లేబర్ కమిషనర్ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నూనె రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఎండి సలీం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, బి ఆర్ టి యు నాయకులు బోడ ఇస్తారి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా నాయకులు గుండ నాగయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,ఎస్ సైదాచారీ, కె ఎస్ రెడ్డి జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు, యూనియన్ నాయకులు గుండె రవి,రేవెల్లి యాదయ్య, నరేందర్, బీసీ డబ్ల్యూ నాయకులు సాగర్ల మల్లయ్య, నాగరాజు, సతీష్, మన్యం శంకర్ కత్తులరవి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి..

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ,నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 04,13,14 వార్డులో 1 కోటి 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు & డ్రైనేజీ నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 04,13,14 వార్డులో 1 కోటి 10 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రెయినేజీల, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. మరో 15 కోట్ల కోసం ప్రభుత్వంకు ప్రతిపాధనలు పంపాం. పట్టణంలో త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది ఈ ప్రభుత్వం. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ప్రభుత్వానికి అండగా



ఉండాలి. గత పాలకులను భరించలేక ఇంటికి పంపారు అని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి అండాలి ఉండాలి. ప్రతి వార్డులో ఇండ్లు లేని పేద వారికి ముందుగా ఇండ్లను కేటాయిస్తాం అని తెలిపారు. బిఆర్ఎస్, బీజేపీ లు ఒప్పందం చేసుకొని జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేశారు. ఐనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, పిఎ సి ఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,నవంబర్ 13(వార్త వేదిక సూర్య):** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు.

17శాతం తేమతో, తాలు ,తరుగు లేకుండా. నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.పి పి సిసెంటర్లో రైతులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగినారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బంది లేవని చెప్పారు. పత్తి కొనుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రైతులు 12 శాతం వరకు తేమ వచ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని అప్పుడు పత్తి కొను గోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు ఉన్నారు.



# రోడ్డును తవ్వారు... మోరీలు మరిచారు

మోత్కూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు పాత సీసీ రోడ్డును తొలగించి నూతన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా నెల రోజులు గడిచిన పూర్తి కాలేదు. అధికారులు డ్రైనేజీ సమస్యలను పట్టించుకోకపోవడంతో మురుగు నీరు చేరి రోడ్డుపై చేరుతుంది. దీంతో స్థానికులు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పక్కనే ఉన్నటువంటి డ్రైనేజీనీ పెద్ద మోరిలోకి కలపాలని స్థానికులు కోరారు. ఈ ప్రాంత ప్రజలకు రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున ఈ మురికి నీరు రోడ్డుపైకి రాకుండా చేయాలన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పలుచోట్ల మోరీలను ఏర్పాటు చేయడంతో పాటు ఈ డ్రైనేజీ నీరు రాకుండా చేయాలని కోరుతున్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ధర్మ పోరాట దీక్ష

వలిగొండ, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):
బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42




శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ, ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య): చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జెల్లా యాదగిరి సోదరుడు జెల్లా శ్రీనివాస్,



హరిత కూతురు వినూషశివతేజ గార్ల వివాహం హైదరాబాద్ ఇంజాపూర్ లో గల ఎస్ పి ఆర్ ఎస్ పి ఆర్ర్మీ రస్తు కన్వెన్షన్ లో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో యాదగిరి,మోతిరాం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రచార జాతలను జయప్రదం చేయాలి

**- జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి**

నల్లగొండ,నవంబర్ 13(వార్త వేదిక సూర్య):
భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.బాలనర్సింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు, గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే



ప్రచార జాతలను జయప్రదం చేయాలని, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి కోరారు. గురువారం నల్లగొండలో ప్రచార జాత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి మాట్లాడుతూ..ప్రచార జాత 19 న నల్లగొండకు వస్తున్న సందర్భంగా నియోజకవర్గం లోని మండల పార్టీ సభ్యులు, అభిమానులు నల్లగొండ పట్టణం లోని పార్టీ సభ్యులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు.

# నల్లగొండ జిల్లాలో తీవ్ర విషాదం

## 20 మంది ఉన్న పత్తి కూలీల ఆటో బోల్తా

దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):
నల్గొండ జిల్లా నేరుడగుమ్ము మండలం బుగ్గ తండా సమీపంలో గురువారం నాడు పత్తి కూలీల ఆటో బోల్తా పడి ఈ దుర్ఘటనలో మొత్తం 14 మంది కూలీలు గాయపడగా వారిలో ఇద్దరు పరిస్థితి అత్యంత విషయంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు పీ ఏ పల్లి మండలం పెద్దగుమ్మం గ్రామానికి చెందిన సుమారు 20 మంది పత్తి కూలీలు కూలి పని కోసం కాసరాజుపల్లి వైపు సుమారు ఉదయం 9 గంటల ప్రాంతంలో బుగ్గ తండ వద్దకు చేరుకోగానే అదుపు తప్పడం వలన ఆటో ఒక్కసారిగా బోల్తా పడింది రోడ్డుపై ఎగిసి పడిన కూలీలు గాయాలతో చెల్లా చెదురు అయినారు గాయపడిన వారందరినీ 108 అంబులెన్స్ ద్వారా దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు గాయపడిన వారిలో మౌనిక కన్నమ్మ సునంద కమలమ్మ చింటూ అంజమ్మ వెంకటయ్య రమేష్ అరవింద్ వెంకటేసులమ్మ అఖిల రమణ ఉన్నట్లుగా గుర్తించారు ప్రమాద విషయం తెలియగానే నేరేడు గుమ్ము ఎస్సై. కే నాగేంద్రబాబు తమ



సిబ్బందితో హటావుటీనా సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు అనంతరం ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేశారు నేరేడగుమ్ము ఎస్ ఐ కే. నాగేంద్రబాబు మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి కూలీలను ఎక్కించుకోవడం వల్లనే ప్రమాద తీవ్రత పెరిగినట్టుగా ప్రాథమికంగా తెలుస్తుంది డ్రైవర్ నిర్లక్ష్యంగా



వివారించిన ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు రోడ్డు భద్రత నియమాక నిబంధాలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# సిపిఐ వంద ఏండ్ల బహిరంగ సభనీ విజయవంతం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

మోటకొండూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య): భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ బోడిగే సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుసిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పాల్గొని అనంతరం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు అవుతున్నాయి. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటుంది భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ శతా వసంతాల ఉత్సవాలను పార్టీ ఆవిభవించి కాన్పూర్లో 1924 డిసెంబర్ 26న ప్రారంభమైన పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి ఎన్నో ఉద్యమాలు చేసిందని అన్నారు. బ్రిటిష్ వారినుండి మన దేశాన్ని విముక్తి కొరకు రాజీలేనిపోరాటలు చేసినందునే ఆనాడు మన పార్టీ పై నిషేధం విధించారన్నారు.ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు అనేక త్యాగాలు ఎంతో మంది అమర వీరులు రక్త తర్పనతోఎన్నో




విజయాలను సాధించి భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వెయ్యిల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలు విముక్తి కలిగి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు.ఆనాటి సాయుధ పోరాటంలో అనేక ఉద్యమాలకు అనేకమంది వీరులకు జన్మనిచ్చిన స్ఫూర్తితో నేటికీ తెలంగాణ అంటే పోరాట గడ్డగా బాషీలుతున్నది అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముగింపు సభ ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్నారని ఈ సభకి లక్షలాది మందితో కామ్రేడ్ లు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు ,మండల కార్యవర్గ సభ్యులు మంచాల రాజమ్మ ,బోళ్ల శీను, మండల కౌన్సిల్ సభ్యులు సూదగాని వెంకన్న ,పల్లె శీను ,సూర్యనారాయణ ,ఎండి షంషుద్దీపై ,రామ్ రెడ్డి గువ్వ వెంకన్న ,పల్లె శీను ,నాగ చారి ,బొంగు బిక్షం, నల్ల బిక్షం ,శనిగారం భాగ్యమ్మ ,మెట్టు యాదయ్య ,గంగాపురం అంజయ్య ,బీరకాయల మధు ,గొట్టిపాముల సునీల్ కుమార్ ,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే మా లక్ష్యం

**- కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా కొత్తగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి గారు కాలనీలో పరిసర ప్రాంతాల్లో సుమారు ?25 లక్షల వ్యయంతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకే తమ ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని అధికారులను ఆదేశించిన ఆయన, ప్రజా సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులను కోరారు. ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, బబ్లూ, సి హెచ్. ప్రభుదాస్,



రామ రావు, ఆదిముల శేఖర్, మధుసూదన్ రెడ్డి, శేఖర్ బాబు రావు, ఎల్.వి. శ్రీనివాస్, భాను రెడ్డి దినకర్, పాండు రంగా రెడ్డి, జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ జవాన్ శేఖర్, సిబ్బంది, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్

మోటకొండూరు, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):
మోటకొండూర్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన పులె సిద్దులు,పులె కృష్ణ తండ్రి పులె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించిచారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్ల అనితమ్మ తరుపున 50 కిలోల బియ్యంను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్,ఉపాధ్యక్షులు పేరబోయిన చంద్రయ్య, కార్యదర్శి బొల్లా వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి అంజనేయులు,మాజీ సర్పంచ్ మారబోయిన బాలసిద్దులు,మోటకొండూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొల్లూరి హరిబాబు,సీనియర్ నాయకులు



బరిగెల నర్సింహులు,పుల్లే మల్లయ్య,మారబోయిన శ్రీనివాస్, కొల్లూరి మహేందర్,మారేబోయిన అంజయ్య, పుల్లే భాస్కర్,బర్ల పరుశరములు,కొల్లూరి జానీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం..

కోరుట్ల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):
జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన జిల్లా ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అలాగే కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన చివరి గింజ వరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, వర్షాల కారణంగా తడిగా ఉన్న ధాన్యాన్ని కూడా రైతులకు కొనుగోలు చేయాలని,




పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని,మక్కలను కొనుగోలు చేసిన వెంటనే కేంద్రాల నుండి త్వరితగతిన లిఫ్ట్ చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న ఫింగర్ ప్రింట్ విధానం వల్ల విదేశాల్లో ఉన్న రైతులకు నష్టం జరుగుతోందని, దానిని తక్షణమే రద్దు చేసి సాధారణ విధానంలోనే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.. రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ,జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , రాజా గౌడ్ సహా పలు అధికారులు పాల్గొన్నారు..



# లింగ సమానత్వంపై అవగాహన

యాదాద్రి భువనగిరి, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు యం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం లో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ మరియు బాస్కో సేవా కేంద్రం హైదరాబాద్ వారు లింగ సమానత్వం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా రీజినల్ కోఆర్డినేటర్ సోడా బత్తిని అంబేద్కర్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ప్రతి అమ్మాయి విద్య వైద్యం తో పాటు రాజకీయ రంగంలో కూడా అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా రాణించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజం మరియు మన దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో నీడ్స్ ఎన్జీవో డైరెక్టర్ కానుగంటి శ్రీశైలం, సంస్థ డైరెక్టర్ సోమన్న , మహిళా సంఘాలు అధ్యక్షురాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పోతనక్ రోజా పేరు మీద జిల్లా గ్రంథాలయానికి 10 వేలు

యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య): పిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ భార్య స్వర్గీయ శ్రీమతి రోజా జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థకు పదివేల రూపాయలు అందజేశారు. గురువారం నాడు జిల్లా గ్రంథాలయ శాఖ కార్యాలయంలో చైర్మన్ అవేజ్ చిస్తికి పీసీసీ కార్యదర్శి గ్రంథాలయ అభివృద్ధికి నగదు డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారి సుధీర్, సామాజిక కార్యకర్త మాటూర్ బాలేష్ గ్రంథాలయ సంస్థ అధికారులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఉద్యాన వనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 14వ వార్డులో శ్రీకంఠ మహేశ్వర కాలనీలో ఉద్యానవనం నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం చేసి శంకుస్థాపన చేశారు నుంచి 1.30 కోట్ల తో ఈ ఉద్యానవనము కోసం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు ఈ నిధులతో పార్కులో నడకదారి పిల్లల ఆట వస్తువుల విభాగం ఓపెన్ యోగ షెడ్డు వాష్ రూమ్ లహరి గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏఈ రంజిత్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాజీ కౌన్సిలర్ సంద గళ్ళ విజయ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగ్గదాల రమేష్ గౌడ్, సుర్వి నర్సింహా గౌడ్, బత్తుల విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్‌కి సెలెక్ట్
# చౌటుప్పల్ విద్యార్థిని నియోజిత

**చౌటుప్పల్, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ కేంద్రంలో 14వ వార్డు పరిధిలో గల నియోజిత అనే విద్యార్థిని అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్‌కి సెలెక్ట్ కావడం జరిగింది వారికి ప్రోత్సహకంగా రవాణా ఖర్చుల నిమిత్తం



కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదిగా 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ గారు,మొగుదాల రమేష్ గౌడ్ గారు,కామిశెట్టి భాస్కర్ గారు,సందగళ్ళ కిరణ్ గౌడ్,మాస్టర్ సాయి (TKD)తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలు వేగవంతంగా కొనసాగుతున్నాయి.

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు మాజీ కో ఆప్షన్..**

**వడ్లు అమ్మిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా డబ్బులు అందుతున్నాయి.**

**గుండాల, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
గుండాల మండల సుద్దాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళు చేపడుతున్నారని మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్ అన్నారు.సుద్దాల పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 17 లోడులు 5005 బస్తాల ధాన్యం కొనుగోలు చేశారు. అనంతరం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులకు ఎలాంటి ఇబ్బంది పరిస్థితులు లేని నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను నడుస్తున్నాయని తెలిపారు.



ధాన్యం రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. గుండాల మండల సుద్దాల గ్రామంలో ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ పరిశీలనలో దంతురి మల్లయ్య గౌడ్,గడ్డమీది కిషన్ గౌడ్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఏఈఓ ఎలా నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఆటోమోటివ్స్ తొర్రూర్ ఆధ్వర్యంలో
# న్యూ విక్టోరిస్ కారు ఆవిష్కరణ

**తొర్రూర్, నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆదర్శ ఆటోమోటివ్స్ షోరూమ్ నందు మారుతి నుండి నూతనంగా వెలువడిన విక్టోరిస్ కారును అనుమాండ్ల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది

ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ లో ఆదర్శ ఆటోమోటివ్స్ బ్రాంచ్ ద్వారా అనేకమంది కస్టమర్లకు మారుతి సేవలు అందించడం అభినందనీయం అన్నారు రానున్న రోజుల్లో కొత్తగా వచ్చిన విక్టోరిస్ కారు అత్యధిక కొనుగోలు కావాలని ఆకాంక్షిస్తున్నానని కస్టమర్లకు ఈ కారు అత్యధిక సేఫ్టీ సంబంధించిన ప్రత్యేకతలు



రూపొందించారని తెలిపారు కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా మారుతి కార్ల డిజైన్లు ఉంటాయని మధ్యతరగతి నుండి అన్ని వర్గాల ప్రజలకు మారుతి కార్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షోరూం బ్రాంచ్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి మెరుగు మల్లేశం గౌడ్ పంజాల శ్రీకాంత్ అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి ఎనమాల రాకేష్ మరియు సిబ్బంది మౌనిక రవి మురళి రాజు వరుణ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.







# రేవెన్స్‌బోర్న్ యూనివర్సిటీ లండన్ వారి మెగా ఎడ్యుకేషన్ సదస్సు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ర్యాంప్ వాక్ షో

**హైదరాబాద్,నవంబర్ 13 (వార్త వేదిక సూర్య):**
రేవెన్స్‌బోర్న్ యూనివర్సిటీ లండన్ విద్యా అవకాశాలను భారత విద్యార్థులకు చేరువ చేస్తూ, సన్వారియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ మరియు ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్‌తో కలిసి హైదరాబాదులోని బంజారాహిల్స్ రాడిసన్ బ్లూలో మెగా ఎడ్యుకేషన్ సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి రేవెన్స్‌బోర్న్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జాన్ కింగ్స్‌బరీ, డిప్యూటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సైమన్ రాబర్ట్‌షా, ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ మోహిత్ గాంబీర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విధి మిస్త్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవెన్స్‌బోర్న్ విశ్వవిద్యాలయం "ఇండస్ట్రీ ఇమర్షన్ ప్రోగ్రామ్"ను ప్రకటించింది. 2026 సెప్టెంబర్ నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు అంతర్జాతీయ సంస్థలలో ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించనుంది.

వైస్ చాన్సలర్ జాన్ కింగ్స్‌బరీ మాట్లాడుతూ.. "రేవెన్స్‌బోర్న్ సృజనాత్మకత, సాంకేతికత, వ్యాపారం కలిసే విశ్వవిద్యాలయం. విద్యార్థులు ఇక్కడ ఇన్నోవేట్ చేయడానికి, కలిసి పనిచేయడానికి, పరిశ్రమలను తిరిగి నిర్వచించడానికి ప్రేరణ పొందుతారు." అన్నారు. బీబీసీ, యాపిల్, సాంసంగ్, గూగుల్, డయార్ (Dior) వంటి గ్లోబల్ బ్రాండ్లలో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్లను తయారు చేయడంలో రేవెన్స్‌బోర్న్ ప్రసిద్ధి చెందింది. 96% ఉపాధి రేటుతో, డిజైన్, మీడియా, ఫ్యాషన్, బిజినెస్, కంప్యూటింగ్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో అత్యాధునిక కోర్సులు అందిస్తోంది.

హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమం భారతీయ విద్యార్థులకు ప్రపంచ స్థాయి సృజనాత్మక, సాంకేతిక కెరీర్‌ల దిశగా మరో ముందడుగుగా నిలిచింది.

# జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

- అడహక్ కమిటీ కన్వీనర్‌గా రాంచందర్
- అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండస్థలాలపై సర్కారుకు వినతులు

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం




సీనియర్ జర్నలిస్ట్స్ సంఘం సీని యర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్ కన్వీనర్‌గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది.

గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీం, ఈ చంద్రశేఖర్, బి. జగ దీష్, కొప్పు నిరంజన్, బి.దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్త్‌కార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది.

మామిడి సోమయ్య, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. ఏకపక్షంగా సోమయ్య వేసిన జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్టు విస్తృత కార్యవర్గం ప్రకటించింది.

## ఓవర్‌లోడ్ ప్యాసింజర్
# ఆటోలపై కేసు నమోదు

**దేవరకొండ, నవంబర్ 13(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పత్తికూళ్ళకు వెళ్లే క్రమంలో పరిమితికి మించి ఆటోలలో పలు గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది. దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో గురువారం ఉదయం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్సై అజ్మీరా రమేష్ వాహనాల తనిఖీలలో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళుతున్న ఆరు ఆటోలపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ విషయంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడితే అటువంటి వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అజ్మీరా రమేష్ హెచ్చరించారు.

## ఎవరెస్ట్ గిరిపుత్రిక మలావత్ పూర్ణకు కేటీఆర్ పరామర్శ

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఎవరెస్ట్ అధిరోహకురాలు మలావత్ పూర్ణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఫోన్ చేసి మాట్లాడారు. అతి చిన్న వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి గిరిపుత్రికగా పేరు తెచ్చుకున్న మలావత్ పూర్ణ తండ్రి దేవీదాస్ కన్నుమూయడంతో, కేటీఆర్ ఆమెను ఓదార్చారు.కేటీఆర్ ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల



బిజీలో ఉన్నప్పటికీ, ఈ విషాద వార్త తెలుసుకుని వెంటనే నిజామాబాద్ జిల్లా, సిరికొండ మండలం, పాకాల గ్రామంలో ఉన్న పూర్ణకు కాల్ చేశారు. పూర్ణ తండ్రి మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పూర్ణకు ధైర్యం చెప్పిన కేటీఆర్, త్వరలోనే స్వయంగా వచ్చి ఆమె కుటుంబాన్ని కలవనున్నట్లు హామీ ఇచ్చారు.

# గిరిజన సమాజం కోసం నిజంగా కృషి చేసింది బీజేపీ ప్రభుత్వం మాత్రమే

- భగవాన్ బిర్సా ముండా జయంతి జనజాతీయ గౌరవ దివస్ సందర్భం
- ఎస్.టీ. కమిషన్ మొదటగా అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వంలోనే ఏర్పడ్డాయి
- మధ్యాహ్న భోజనం అందించే కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు
- రాష్ట్రవ్యాప్తంగా నాసిరకం బియ్యం
- మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయకండి
- బకాయిలు చెల్లించండి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఈరోజు చాలా రాజకీయ పార్టీలకు ఎన్నికలు అంటే కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికి ఒక సాధనం మాత్రమే. కానీ భారతీయ జనతా పార్టీకి (బీజేపీ)ఎన్నికలతో పాటు దేశ గౌరవం కోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం, దేశ సంస్కృతి మరియు ధర్మాన్ని కాపాడేందుకు పోరాడిన మహనీయులను గౌరవించే సంప్రదాయం ఉంది.

మొఘలులపై, బ్రిటిష్‌లపై, భారత నాగరిక విలువల కోసం పోరాడిన యోధుల జన్మదినాలను బీజేపీ ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వస్తోంది.

ఇటీవలి కాలంలో సర్దార్ వల్లభాయి పటేల్ గారి 150వ జయంతిని "రన్ ఫర్ యూనిటీ", "మార్చ్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా ఘనంగా జరుపుకున్నాం. కొద్ది రోజుల క్రితం వందే మాతరం 150 సంవత్సరాల సందర్భంగా కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించాం.

ఈరోజు మరో ప్రత్యేక సందర్భం మహానాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి. 1875లో నేటి ఝార?ండ్ ప్రాంతంలో జన్మించిన బిర్సా ముండా గారు 1875 నుండి 1900 వరకు బ్రిటిష్‌లకు వ్యతిరేకంగా పోరాడారు. కేవలం 25 ఏళ్ల వయసులో ఆయన జైలులో మరణించారు. ప్రతి భారతీయుడూ ఆయన జీవిత గాథ తెలుసుకోవాలి. ఆయన స్మారకార్థం భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జనజాతీయ గౌరవ దివస్"గా ప్రకటించింది. రాంజీ గోండ్, కొమరం భీమ్, అల్లూరి సీతారామ రాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరూ అడవుల్లో నుంచే బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తమ వంతు కృషి చేశారు.

మనం తరచుగా 1857 తిరుగుబాటును "భారత తొలి స్వాతంత్ర్య సమరం"గా గుర్తిస్తాం. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో వర్గాలు, సమూహాలు తమ పోరాటాన్ని కొనసాగించాయి. అందులో గిరిజన సమాజాల పాత్ర అత్యంత కీలకం. ముఖ్యంగా బిర్సా ముండా గారు బ్రిటిష్‌లతో పాటు మిషనరీల అన్యాయాలకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడారు. ఆయన భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆశ, ప్రేరణ, ధైర్యాన్ని ఇచ్చారు.

ఆయన 150వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంలో మా గిరిజన మోర్చా చేస్తున్న పనుల గురించి కొంత వివరించాలనుకుంటున్నాను.

నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత గిరిజన సంక్షేమ రంగంలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆయన నాయకత్వంలో.. 6,700 గ్రామాల్లో 90,000 ఇళ్లకు పైప్‌లైన్ ద్వారా తాగునీటి సదుపాయం కల్పించబడింది. గిరిజన ప్రాంతాలకు విద్యుత్ చేరింది. 1,000 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు స్థాపించబడ్డాయి. 531 గిరిజన తెగలను "వన్ ధన్ వికాస్ కేంద్రాలు" కింద సమీకరించి ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలు చేపట్టబడ్డాయి.

బిర్సా ముండా స్వాతంత్ర్యం, స్వదేశీ భావన, ఆత్మనిర్భరత కోసం పోరాడారు. ఆయన స్ఫూర్తితో ప్రభుత్వం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించింది. 2023లో మాత్రమే 17 గిరిజన ఆధిక్య ప్రాంతాల్లో 6.7 కోట్లు (67 మిలియన్) మందికి ఆరోగ్య పరీక్షలు, మొబైల్ హాస్పిటల్ సేవలు, రవాణా సదుపాయాలు లభించాయి. 11 గిరిజన స్వాతంత్ర్య యోధుల మ్యూజియాలు ఏర్పాటు చేయబడ్డాయి.

73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల ద్వారా బీజేపీ ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థలో గిరిజన నాయకత్వాన్ని బలోపేతం చేసింది. ఈ ఏడాది గిరిజన సంక్షేమం కోసం రూ. 42,000 కోట్లు కేటాయించబడటం మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

మన రాష్ట్ర విషయానికి వస్తే ు కాంగ్రెస్ పాలనలో గిరిజన సంక్షేమం ఎప్పుడూ ప్రాధాన్యం పొందలేదు. గిరిజన సమాజం కోసం నిజంగా కృషి చేసింది బీజేపీ ప్రభుత్వం మాత్రమే. గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఎస్.టీ. కమిషన్ మొదటగా అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వంలోనే ఏర్పడ్డాయి. పలు నోడల్ ఏజెన్సీల ద్వారా గిరిజన అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాము.

ఈ జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా తెలంగాణ ప్రజలందరినీ మా గిరిజన వీరులను స్మరించేందుకు, వేడుకల్లో పాల్గొనాలని కోరుతున్నాను. ఇక కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గిరిజనులను నిర్లక్ష్యం చేసింది. తెలంగాణలో కూడా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బకాయిలు చెల్లించలేదు. ముఖ్యమంత్రి ఇటీవల కొంత బకాయిలు క్లియర్ చేస్తామని చెప్పారు. కానీ పూర్తిగా కాదు.

గురుకుల పాఠశాలలు, బీసీ హాస్టళ్లలో, గిరిజన హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లకు చెల్లింపులు లేకపోతే మధ్యాహ్న భోజన పథకం స్తంభించే ప్రమాదం ఉంది. అనేక బీసీ హాస్టళ్లలో ఆహార నాణ్యత తీవ్రంగా తగ్గింది. విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. నిన్న అచ్చంపేటలో బీసీ హాస్టల్‌లో 50%–%60 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. వికారాబాద్‌లో కూడా హాస్టల్ భోజనం తిన్న తర్వాత అనేక మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నాసిరకం బియ్యం అందిస్తున్నారు. మీరు "ఫైన్ రైస్" ఇస్తున్నామని చెబుతున్నారు ు కానీ మన పిల్లలకు ఇస్తున్నది ఏ రకం బియ్యం? ఒకవైపు కాంట్రాక్టర్లకు డబ్బు చెల్లించకుండా, మరోవైపు మన పిల్లల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును ప్రమాదంలో పెడుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన పథకం బకాయిలు చెల్లించి, హాస్టల్ విద్యార్థులందరికీ మంచి, పోషకాహార భోజనం అందించాలి. గురుకులాలు, హాస్టళ్లు మూతపడకుండా చూడాలి. గిరిజన మరియు బీసీ హాస్టళ్లలోని ఈ విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత.

అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేయకండి. బకాయిలు చెల్లించండి. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడండి. వారికి సమయానికి, నాణ్యమైన భోజనం అందించండి.





# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

### ద కేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు.


వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.

# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

### దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన

ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ÷-లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో





పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్ లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్ లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్ ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్ కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు. సో... మహేశ్ బాబు అభిమానులు, సినిమాను ప్రేమించే వారు ఏ రీతిన ఈ కార్యక్రమంలో పాల్గొని, ఏ స్థాయిలో దీనిని విజయ వంతం చేస్తారో చూడాలి.

# దర్శకత్వం చేస్తానంటున్న రానా



నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.



# నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

### ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల


ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెపరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆకాశంలో ఒక తార చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటిస్తుండగా.. శృతిహాసన్ కీలక పాత్రలో నటిస్తోంది. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లీడింగ్ బ్యానర్లపై తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



# ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.

ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ధర్మేంద్ర ఇంటిముందు మీడియా

### ఆగ్రహం వ్యక్తం చేసిన తనయుడు సన్నీ

బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ మీడియాపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన తన సహనాన్ని కోల్పోయి .. నోటి మాట జారారు. ముంబైలోని ఇంటి ముందు వేచి చూస్తున్న మీడియా, ఫోటోగ్రాఫర్లపై అసహనాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ నటుడు ధర్మేంద్ర ప్రస్తుతం ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. బ్రీచ్ క్యాండీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ధర్మేంద్రకు ఇంటి వైద్యం అందిస్తున్నారు. అయితే కవరేజీకి వెళ్లిన మీడియా.. సన్నీ డియోల్ ఇంటి ముందే పడిగాపులు కాచింది. ఆ సమయంలో మీడియాను ఉద్దేశిస్తూ సన్నీ కాస్త ఆగ్రహానికి లోనయ్యాడు. చేతులు జోడించి మరీ సన్నీ డియోల్ మీడియాను తిట్టేశాడు. మీకు సిగ్గుగా అనిపించడం లేదా, మీకూ తల్లితండ్రులు, పిల్లలు లేరా, సిగ్గుగా ఎందుకు లేదని సన్నీ అన్నారు. ధర్మేంద్ర గురించి న్యూస్‌ను ప్రచురించే ఉద్దేశంతో కొన్ని రోజుల నుంచి ఫ్యామిలీ ఇంటి ముందే మీడియా ఎదురుచూస్తున్నది. దీంతో తీవ్ర ఫ్రస్టేషన్‌కు గురైన సన్నీ డియోల్ తనదైన స్టయిల్‌లో తన కోపాన్ని వ్యక్తం చేవ్యాడు. ప్రైవసీ ఇవ్వాలంటూ కోరాడు. సన్నీ ఆగ్రహానికి చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది. సోషల్ మీడియాలో చాలా మంది యూజర్లు సన్నీకి మద్దతు తెలిపారు. డియోల్ ఫ్యామిలీ ప్రైవసీని మీడియా గౌరవించడం లేదని కొందరు యూజర్లు అన్నారు. ధర్మేంద్ర ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆయన కూతురు ఈషా డియోల్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**